క్లుప్తంగా

నేడు సంక్రాంతిపల్లెలో సురక్ష

బంగారుపాళెం: మండలంలోని సంక్రాంతిపల్లె సచివాలయంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష–2 కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ హరిప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటలకు వైద్య శిబిరం ప్రారంభం అవుతుందన్నారు. సచివాలయం పరిధిలోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

నేడు నడక ర్యాలీ

చిత్తూరు రూరల్: రోడ్డు భద్రతా మాసోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నడక ర్యాలీ నిర్వహించనున్నట్లు డీటీసీ నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఉదయం 9 గంటలకు చిత్తూరు నగరంలోని గాంధీ విగ్రహం నుంచి ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు. 500 విద్యార్థులతో రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ ఈ ర్యాలీని చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చిత్తూరు కార్పొరేషన్: కొత్తపల్లెమిట్ట సబ్‌స్టేషన్‌లో మరమ్మతు పనుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరా వేళల్లో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఈఈ పద్మనాభపిళ్లై తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పెనుమూరు, జీడీనెల్లూరు, పాలసముద్రం మండలాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు. వినియోగదారులు దీన్ని గుర్తించి, సహకరించాలని కోరారు.

ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా జరీనాతాజ్



పూతలపట్టు: మండలంలోని పి.కొత్తకోట పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్న జరీనాతాజ్ ఉత్తమ పంచాయతీ కార్యదర్శి అవార్డుకు ఎన్నికయ్యారు. చిత్తూరులో శుక్రవారం నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో డీపీఓ లక్ష్మి ఆమెకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

నేడు సర్వసభ్య సమావేశం

పూతలపట్టు: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం ఉదయం 10 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహిస్తుంచనున్నట్లు ఎంపీడీఓ గౌరి ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్నికలకు ముందు ఇదే చివరి సర్వసభ్య సమావేశమని తెలిపారు. కావున మండల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు తప్పక పాల్గొనవలసిందిగా తెలిపారు.

నేడు కౌన్సిల్ సాధారణ సమావేశం

చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరపాలక సంస్థ కౌన్సిల్ సాధారణ సమావేశం శనివారం నిర్వహించనున్నట్లు మేయర్ అముద తెలిపారు. ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు. ఎక్స్ అఫిషియో సభ్యులు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు.

జగనన్న కోసం నేడు సిద్ధం



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

గుడిపాల: జగనన్న కోసం నాడు సిద్ధం– నేడు కూడా సిద్ధంగా ఉన్నట్లు వసంతాపురం సర్పంచ్ రజనీకాంత్ అన్నారు. మండలంలోని వసంతాపురం గ్రామంలో శుక్రవారం జగనన్న కోసం సిద్ధం పోస్టర్లను ఆవిష్కరించారు. ఇందులో భాగంగా గ్రామస్తులతో కలిసి తామందరం జగనన్న కోసం సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు. ఎంతమంది వచ్చి ఎన్ని కుట్రలు చేసినా జగనన్నతోనే మేమందరం ఉంటామని గ్రామస్తులు ప్రతిజ్ఞ చేశారు.

వైఎస్సార్‌సీపీతోనే బలిజల అభ్యున్నతి

పలమనేరు: రాష్ట్రంలో బలిజల అభ్యున్నతి కోసం వైఎస్సార్‌సీపీ చేసినంతగా గతంలో ఏ ప్రభుత్వమూ చేయలేదని టీటీడీ బోర్డు మాజీ సభ్యులు పోకల ఆశోక్‌కుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం స్థానికంగా ఓ కల్యాణ మండపంలో బాస్(బలిజ అభ్యుదయసేవా సంఘం)13వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పోకల మాట్లాడారు. బలిజలు ఐక్యంగా ఉంటేనే అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. ఉమ్మడి జిల్లాలోని మదనపల్లె, పుంగనూరు, పలమనేరులో శ్రీకృష్ణ దేవరాయల విగ్రహాల ఏర్పాటులో తమకు సహకరించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి బలిజలందరూ కృతజ్ఞతగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో బలిజల ఓట్ల కోసం చంద్రబాబు చెప్పే మాయమాటలు, జిమ్మిక్కులను నమ్మరాదని, మేలు చేసిన వారెవరో గుర్తుంచుకోవాలని కోరారు. అనంతరం బలిజ కులంలోని సీనియర్ సిటిజన్లను సన్మానించారు. 15మంది పేద విద్యార్థులకు ఉపకార వేతనాలను పంపిణీ చేశారు. బాస్ నాయకులు సుధాకర్, ఏకే మూర్తి, ఆకుల గజేంద్ర ప్రసాద్, చిత్తూరు మాజీ ఎమ్మెల్యే మనోహర్, కిరణ్‌రాయల్, ఏకే కిరణ్, బాలగురునాథ్, కోటి, రవి, వై శ్రీధర్, శశి, పగడాల ప్రవీణ్, పూల చైతన్య తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు: కోర్టు ఆవరణలో జాతీయ జెండా ఎగురవేస్తున్న జిల్లా జడ్జి భీమారావు



చిత్తూరు: జెండా వందనం చేస్తున్న మేయర్ అముద, కమిషనర్ అరుణ



కాణిపాకంలో జెండా వందనం చేస్తున్న ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, ఈఓ వెంకటేశు



బంగారుపాళెం: స్వాతంత్ర్యోద్యమ నాయకుల వేషధారణలో గణతంత్ర దినోత్సవానికి హాజరైన విద్యార్థులు



నింగిలోన ఓలలాడిన త్రివర్ణం

- ఘనంగా గణతంత్ర దినోత్సవం
- జెండా వందనంలో అధికారులు, ప్రజాప్రతినిధులు
- జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారులు



చిత్తూరు పరేడ్ మైదానంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో విద్యార్థుల తిరంగా విన్యాసం

చిత్తూరు అర్బన్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం మువ్వన్నెల జెండా నింగికెగిరింది. ప్రభుత్వ కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. చిత్తూరులోని జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు జాతీయ జెండాను ఎగురవేశారు. న్యాయమూర్తులు రమేష్, శ్రీదేవి, శ్రీనివాసమూర్తి, మాధవి, ఉమాదేవి పాల్గొన్నారు. చిత్తూరు మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ అరుణ జెండాను ఆవిష్కరించారు. మేయర్ అముద, డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఉత్తమ సేవలు అందించినవాళ్లకు ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. చిత్తూరులోని న్యాయవాదుల సంఘ కార్యాలయం (బార్)లో అధ్యక్షులు రాజేంద్రరెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

క్లాస్–4 ఉద్యోగుల వందనం

చిత్తూరు కార్పొరేషన్: క్లాస్–4 ఉద్యోగుల సంఘం జిల్లా కార్యాలయం వద్ద నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం గణతంత్ర విశిష్టతను తెలియజేశారు.

బంగారుపాళెం: మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ సచివాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ హరిప్రసాద్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్‌కుమార్, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ రామచంద్రారెడ్డి, ఎంపీపీ అమరావతి, జెడ్పీటీసీ సోమశేఖర్ పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద ఇన్‌చార్జి తహసీల్దార్ అనీల్‌కుమార్, ఎంఆర్‌సీ వద్ద ఎంఈఓలు నాగేశ్వర్ రావు, రమేష్‌బాబు, పోలీస్‌స్టేషన్ వద్ద సీఐ నాగరాజరావు, పెన్షనర్ భవనం వద్ద మండల అధ్యక్షుడు కష్ణయ్య, ప్రభుత్వ ఆస్పత్రి వద్ద ప్రధాన వైద్యాధికారి డాక్టర్ శరీష, తుంబకుప్పం పిహెచ్‌సీ వద్ద డాక్టర్ లోహిత్‌చెంగల్ రాయన్ జాతీయ జెండాలను ఎగురవేశారు. పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ సిటజన్లను సత్కరించారు. దేశనాయకుల వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు.

జెండా వందనం

చిత్తూరు రూరల్: నగరంలోని జిల్లా రవాణా కార్యాలయంలో డీటీసీ నిరంజన్‌రెడ్డి త్రివర్ణ జెండాను ఎగుర వేసి వందనం చేశారు. కార్యక్రమంలో ఆర్టీఓ సునీల్, ఎంవీఐలు రాజేశ్వరరావు, వాసుదేవారెడ్డి, దీపిక, మురళి పాల్గొన్నారు. చిత్తూరు ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి, ఎంఈఓ సెల్వరాజ్, జెడ్పీటీసీ ఎం.ఎస్‌బాబునాయుడు జెండా ఎగురవేశారు.

ఘనంగా 'రిపబ్లిక్ డే'

పూతలపట్టు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ గౌరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విజయ భాస్కర్, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ రాంభూపాల్ జెండా వందనం చేశారు.

గణతంత్ర వేడుకలు

ఐరాల: మండలంలో ఎంపీడీఓ కార్యాలయం వద్ద తహసీల్దార్ సుశీలమ్మ, ఎంపీడీఓ నాగరాజు, ఎంపీపీ మోహన్, పీహెచ్‌సీ వద్ద వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏఓ వరలక్ష్మి, ఎమ్మార్సీలో ఎంఈఓలు రుషీంద్రబాబు, దామోదర్‌నాయుడు జాతీయ జెండాను ఎగుర వేసి, వందనం చేశారు.

జాతీయ జెండా ఆవిష్కరణ

తవణంపల్లె: ఎంపీడీఓ కార్యాలయంలో మండల సచివాలయ కన్వీనర్ హరికృష్ణారెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు హరిరెడ్డి, అధికారులతో కలసి జాతిపిత మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూజలు చేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీడీఓ అబ్దుల్‌కలాంఆజాద్ జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గుణశేఖర్ రెడ్డి జెండా వందనం సమర్పించారు. పోలీస్ స్టేషన్‌లో ఏఎస్‌ఐ రాజేంద్ర, పీహెచ్‌సీలో డాక్టర్ ప్రియాంక, డాక్టర్ మోహన్‌వేలు, డాక్టర్ వినయ్‌కుమార్ మువ్వన్నెల జెండాను ఎగువ వేశారు. టి.పుత్తూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రవిచంద్రారెడ్డి జాతీయ జెండాను ఎగుర వేశారు. పాఠశాలల్లో గణతంత్ర వేడుకలను నిర్వహించి పిల్లలకు వివిధ రకాల పోటీలను నిర్వహించారు.



చిత్తూరు ఎంపీడీఓ కార్యాలయంలో..

వాడవాడలా గణతంత్ర దినోత్సవం

గుడిపాల: స్థానిక మండల కార్యాలయాల వద్ద తహసీల్దార్ బాబూరాజేంద్రప్రసాద్, ఎంపీడీవో రాజశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, వసంతాపురం సచివాలయం వద్ద సర్పంచ్ రజనీకాంత్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ సంధ్య, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్‌ఐ రామమోహన్, సింగిల్‌విండో కార్యాలయం వద్ద సీఈఓ సెల్వం, వ్యవసాయ కార్యాలయం వద్ద వ్యవసాయాధికారి మాధవి, ఎంఆర్‌సీ కార్యాలయంలో ఎంఇఓ రామ్‌నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించిన వందనం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

మండలంలోని నరహరిపేట జెడ్పీ హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

కాణిపాకంలో ...

కాణిపాకం(యాదమరి): కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి కార్యనిర్వహణ అధికారి కార్యాలయంలో ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, ఈఓ వెంకటేశు శుక్రవారం గణతంత్ర వేడుకలను జరుపుకున్నారు. ఉదయం కార్యాలయంపై మువ్వెన్నల జెండాను ఆలయ చైర్మన్, ఈఓ ఎగురవేసి పలువురికి మిఠాయిలు పంచి పెట్టారు. కార్యక్రమంలో బోర్డు సభ్యులు కాంతమ్మ, జయశ్రీ, ఏఈఓలు ఎస్వీ కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, విద్యాసాగర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో..

యాదమరి: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు జరుపుకున్నారు. తహసీల్దార్ హనుమంతు, ఎంపీడీఓ శివరాజ్, ఎస్‌ఐ మునస్వామి ఆయా కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగుర వేశారు. యాదమరి ఉన్నత పాఠశాలలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.



చిత్తూరు: జెండావందనం చేస్తున్న నాయకులు



యాదమరి ఉన్నత పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థులు



గుడిపాల: ఎంపీడీవో కార్యాలయం వద్ద జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి



చిత్తూరు: జెండాకు వందనం చేస్తున్న డీటీసీ నిరంజన్‌రెడ్డి, కార్యాలయ బృందం



పూతలపట్టు: ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున ఎంపీడీఓ గౌరి



ఐరాల: గణతంత్ర వేడుకల్లో భాగంగా జెండా ఎగుర వేస్తున్న అధికారులు, నాయకులు



బంగారుపాళెం: ఎంపీడీఓ కార్యాలయం వద్ద జెండావిష్కరణలో మాజీ ఎమ్మెల్యే సునీల్‌కుమార్



తవణంపల్లె : జెండాను ఆవిష్కరించిన ఎంపీడీఓ అబ్దుల్‌కలాం ఆజాద్



యాదమరి: ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీడీఓ శివరాజ్

వైఎస్సార్‌సీపీ విజయానికి సమష్టిగా కృషి చేద్దాం

చిత్తూరు కార్పొరేషన్: అందరూ ఐకమత్యంగా ఉండి వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేద్దామని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త విజయానందరెడ్డి తెలిపారు. మాజీ ఎంపీటీసీ చిన్ని ఆధ్వర్యంలో శుక్రవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన విజయానందరెడ్డి మాట్లాడుతూ అందరి సంక్షేమం కోసం జగనన్న పాటుపడుతున్నారని చెప్పారు. అనంతరం వీధివర్తకులకు తోపుడు బండ్లు, బియ్యం బస్తాలు, 120 మంది పేదలకు దుప్పట్లు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, కార్పొరేటర్ సునీత, సహదేవన్, మధురెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు అను, నాయకులు త్యాగ, కేపీ శ్రీధర్, కుమార్, రవిరెడ్డి పాల్గొన్నారు.



తోపుడు బండ్లను అందజేస్తున్న చిత్తూరు నియోజకవర్గ సమన్వయకర్త విజయానందరెడ్డి

జిల్లాను అన్ని రంగాల్లో ముందంజలో నిలుపుదాం

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లాను అన్ని రంగాల్లో ముందంజలో నిలుపుదామని కలెక్టర్ షణ్మోహన్ అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కలెక్టర్ బంగ్లాలో జిల్లా అధికారులకు హైటీ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలని చెప్పారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక నృత్యాలు అందరినీ అలరించాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు కలెక్టర్ సతీమణి వైష్ణవి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు, డీఆర్‌ఓ రాజశేఖర్, జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి, ఆర్డీఓ చిన్నయ్య, డీఆర్‌డీఏ పీడీ తులసి, సాంఘీక సంక్షేమ శాఖ డీడీ రాజ్యలక్ష్మి, ఎల్‌డీఎం హరీష్, ఐఅండ్‌పీఆర్ డీడీ పద్మజ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న కలెక్టర్ సతీమణి వైష్ణవి

ఉత్తమ సేవలకు అవార్డుల ప్రదానం

వివిధ శాఖల్లో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులు పురస్కారాలు అందుకున్నారు. చిత్తూరు పోలీస్ పరేడ్ మైదానంలో శుక్రవారం నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ రిశాంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను స్వీకరించారు.

– చిత్తూరు కలెక్టరేట్



శివకుమార్, ఏవో, ఎస్సీ కార్పొరేషన్



గోవర్ధన్, నగరపాలక అసిస్టెంట్ కమిషనర్



శ్రీదేవి, ఆపరేటర్, డీఈఓ కార్యాలయం




తులసీరామ్, జూనియర్ అసిస్టెంట్



స్వర్ణకుమారి, సీనియర్ అసిస్టెంట్



నాగరాజరావు, అకౌంట్స్ ఆఫీసర్, సమగ్రశిక్ష శాఖ



కలెక్టర్ షణ్మోహన్ చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న డీఈఓ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ సాయిప్రశాంతి



ప్రతాప్, ఎఫ్‌బీఓ, బంగారుపాళెం | టి.చిరంజీవి, ఐటీ వింగ్, పౌరసరఫరాలశాఖ. | సరిత, డీటీ, కలెక్టరేట్ | ఉమాపతి, డేటా ఎంట్రీ ఆపరేటర్ | రేఖ, సీనియర్ అసిస్టెంట్, కలెక్టర్ కార్యాలయం | కుప్పస్వామినాయక్, టెక్నికల్ అసిస్టెంట్ | సదాశివయ్య, టెక్నికల్ అసిస్టెంట్ | తిలక్‌కుమార్, టైపిస్ట్, ఐ అండ్ పీఆర్ శాఖ | మురళీకృష్ణ ఎస్సీ సంక్షేమ శాఖ | హసీనా, జేఏ, మైనారిటీ సంక్షేమ శాఖ



మల్లప్ప, ఏఎస్‌ఐ, బంగారుపాళెం | మునిరత్నం, పోలీసుశాఖ | సుమీయా, జూనియర్ అసిస్టెంట్, రెవెన్యూశాఖ | ధనుంజయ, డిప్యూటీ తహసీల్దార్ | మోహన్, పోలీసుశాఖ | సురేష్, పోలీసుశాఖ | రఘు, పోలీసుశాఖ | ఎస్పీ చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న పరంధామయ్యనాయుడు